క్లుప్తంగా

పంచాంగం ఆవిష్కరణ



పంచాంగం ఆవిష్కరిస్తున్న మంత్రి

సంస్థాన్ నారాయణపురం: ఖగోళ, గణాంక, సైన్స్, తదితర శాస్త్రాల సమ్మిళితమే పంచాంగం అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలోని జనగాం గ్రామానికి చెందిన సిద్ధాంతి కొండోజు లక్ష్మీనర్సింహాచార్యులు రూపొందించిన శ్రీక్రోధి నామ పంచాంగంను సోమవారం హైదరాబాద్‌లో మంత్రి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో కంచకట్ల సంపత్, వెంకటాచారి, మారోజు భాస్కర్, కొండోజు ముక్తేష్, అనంత్‌శర్మ, శంకర్‌శాస్త్రి, వెంకటేశ్వర్లు, హరిప్రసాద్ ఉన్నారు.

వేతనాలు ఇవ్వాలని వినతి



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

ఆత్మకూరు(ఎం): గ్రామ పంచాయతీ కార్మికులకు గత ఐదు నెలల నుంచి వేతనాలు ఇవ్వలేదని, ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు అందించాలని కార్మికులు కోరారు. ఈమేరకు సోమవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. వారిలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు సుధాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పైల గణపతి, జిల్లా నాయకులు స్వామి, మండల నాయకులు కూరెల్ల కిష్టయ్య, తాల్లపెల్లి నర్సయ్య బండారి అయిలయ్య, పత్తెపురం కిష్టయ్య, కల్వల లక్ష్మయ్య, పద్మ, యాదయ్య, మల్లయ్య, కవిత ఉన్నారు.

తల్లిదండ్రులు పిల్లలకు సమయాన్ని కేటాయించాలి



జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభిస్తున్న ప్రజాకవి జయరాజ్

చౌటుప్పల్: తల్లిదండ్రులు తమ పిల్లలకు అధిక సమయం కేటాయించాలని కాళోజి పురస్కార గ్రహీత, ప్రజాకవి జయరాజ్ అన్నారు. ఆదివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన స్కూల్ వార్షికోత్సవాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల కళా ప్రదర్శనలు, నాటకాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు టి.రమేష్, ప్రముఖ చిత్రకారుడు శ్రీనివాస్, సామాజిక ఆరోగ్యాధికారి బడుగు శ్రీరాములు, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, పాఠశాల డైరెక్టర్ అవ్వారు గోవర్ధన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్ల, తుక్కాపురం గ్రామాల పరిధిలో ఎండిపోయిన వరి పొలాలను కూరెళ్ల క్లస్టర్ వ్యవసాయ శాఖ విస్తరణాధికారి క్రాంతి సోమవారం పరిశీలించారు. తుక్కాపురంలో మారుపాక అంజయ్య, కూరెల్లలో వనం రాములు పంట పొలాలు ఎండిపోవడంతో 8న 'పంట పశువుల మేతకు' అన్న శీర్షిక సాక్షిలో కథనం ప్రచురితమైంది. దీంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎండిపోయిన పొలాలను పరిశీ లించారు.

జాప్యం చేయొద్దు

సంస్థాన్ నారాయణపురం: గృహజ్యోతి పథకం దరఖాస్తుల స్వీకరణలో జాప్యం లేకుండా చూడాలని బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. వారిలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, వంగరి రఘు, నందగిరి జగత్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, అశోక్, గణేష్, ప్రదీప్, గిరి, శ్రవణ్, మంజునాథ్‌రెడ్డి, జంగయ్య, నవనీత్, అజయ్ తదితరులున్నారు.

రైతు సంఘం ధర్నా



సూపరింటెండెంట్ శ్రీనివాసకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

చౌటుప్పల్: భూగర్భ జలాలు అడుగంటడంతో వరి పంటలు దెబ్బతిని నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో ప్రతినిధులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక సంజీవరెడ్డి, బండారు నర్సింహ, గంగదేవి సైదులు, ఆకుల ధర్మయ్య, కొండె శ్రీశైలం, చీరిక అలివేలు, రాఘవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, బాలనర్సింహ, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

రంజాన్‌ను శాంతియుతంగా జరుపుకోవాలి

- కలెక్టర్ హనుమంతు కే. జెండగే



మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతు కే.జెండగే

సాక్షి,యాదాద్రి : రంజాన్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన శాంతిసంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం నుంచి రంజాన్ మాసం ప్రారంభం కానుందని, ప్రజలంతా సోదరభావంతో మెలగాలని సూచించారు. అధికారులు తమకు కేటాయించిన విధులను సమన్వయంతో నిర్వర్తించాలని పేర్కొన్నారు. మసీదుల వద్ద పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని స్పష్టం చేశారు. డీసీపీ రాజేశ్‌చంద్ర మాట్లాడుతూ ఇఫ్తార్ విందుల సమాచారాన్ని ముందుగానే తెలియజేస్తే అవసరమైన ఏర్పాట్లు చేస్తామన్నారు. మసీదుల వద్ద పార్కింగ్‌కు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రంజాన్ మాసంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. సామరస్య వాతావరణంలో రంజాన్ జరుపుకోవాలని కోరారు. సమావేశంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఆర్డీఓలు అమరేందర్, శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీఓ కృష్ణన్, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ అధికారి యాదయ్య, డీపీఓ సునంద, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్, అగ్నిమాపక శాఖ, పౌర సరఫరాల అధికారులు, తహసీల్దార్లు, శాంతి సంఘం సభ్యులు బట్టు రామచంద్రయ్య, అతహర్, వై.అశోక్, మహ్మద్ తాహెర్, ఎంఏ వాహిద్, ఎండీ ఫర్వేజ్ అహ్మద్, దేవరకొండ నర్సింహా, ఎండీ లాయిఖ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

భువనగిరిటౌన్ : పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ హనుమంతు కే.జెండగే కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అయ్యారు. పోలింగ్ కేంద్రాల మార్పులు, కొత్తగా ఏర్పాటు చేస్తున్న కేంద్రాలపై చర్చించారు. ఓటరు నివాసానికి, పోలింగ్ కేంద్రానికి మధ్య రెండు కిలోమీటర్లకు మించి దూరం ఉంటే అనుబంధ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. భువనగిరి, ఆలేరు, మునుగోడు (చౌటుప్పల్, నారాయణపురం), నకిరేకల్ (రామన్నపేట), తుంగతుర్తి (మోత్కూర్, అడ్డగూడూరు) నియోజకవర్గాల పరిధిలో 812 పోలింగ్ కేంద్రాలు ఉండగా 3 కేంద్రాలు మార్పు చేయనున్నామని తెలిపారు. అలాగే నాలుగు అనుబంధ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. హేతుబద్ధీకరణ తరువాత 816 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని పేర్కొన్నారు. సమావేశంలో బీఎస్పీ, సీపీఐ, కాంగ్రెస్ పార్టీల నుంచి బట్టు రామచంద్రయ్య, వై.అశోక్, ఎండీ లయాఖ్ అహ్మద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిప్యూటీ తహసీల్దార్లు సురేశ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు వేంకటేశ్వరాలయం ముస్తాబు



శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం

రాజాపేట: మండలంలోని రేణికుంట గ్రామ రెవెన్యూ పరిధిలోని సంకల్ప సిద్ధి శ్రీవేంకటేశ్వరాలయంలో పూర్ణప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. మంగళవారం నుంచి 16వ తేదీ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఇందులోభాగంగా నేడు అంకురార్పణ సంకల్పం, విష్వక్సేనారాధన, వాస్తుపూజ, ప్రధాన హోమం, ఆవాహనం, జలాధివాసం, మహాకుంభాభిషేకం, మహదాశీర్వచనం, 17న యంత్ర ధృవమూర్తి స్థాపన, మహాపూర్ణాహుతి, శ్రీవారి దివ్యమంగళ దర్శనం, భక్తులకు అన్నదానం, 18న కల్యాణోత్సవం జరిపించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న బీర్ల ఐలయ్య

ఆలేరురూరల్: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో 179 మంది లబ్ధిదారులకు సోమవారం ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు ఎవరు ముందుగా గృహప్రవేశం చేస్తారో వారికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు జనగాం ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, హరిబాబు, యాదగిరి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపీపీ అశోక్, మధు, బాలరాజు, వెంకటేష్, సురేష్, ఎంపీటీసీ బాకి లక్ష్మి పాల్గొన్నారు.

రూ.19.84 కోట్ల మున్సిపల్ బడ్జెట్‌కు ఆమోదం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కౌన్సిల్ 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.19.84 కోట్ల బడ్జెట్ ఆదాయ, వ్యయ అంచనాలకు ఆమోదం తెలిపింది. సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ బడ్జెట్ అంశాలను చదివి వినిపించారు. వార్షిక బడ్జెట్‌లో వివిధ ఆదాయ మార్గాలు, వ్యయం, అంచనాలపై కౌన్సిలర్లు, అధికారులు చర్చించారు. ఎమ్మెల్యే సామేల్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, ఎర్రబెల్లి మల్లమ్మ, మలిపెద్ది రజిత, వనం స్వామి, దబ్బెటి విజయ, కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు పోలినేని ఆనందమ్మ, ఎం.డి.షాహినీసుల్తానా, అబ్దుల్‌నబీ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా మోత్కూరు పురపాల సంఘం పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పెరిగిన రూ.వేయి వేతనం చెక్కును సిబ్బందికి మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత అందజేశారు.

సాగునీరందించి రైతులను ఆదుకోవాలి



భువనగిరి రూరల్: తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు



యాదగిరిగుట్ట రూరల్: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి రూరల్: కొండపోచమ్మ ప్రాజెక్టు ద్వారా వడపర్తి కత్వలోకి గోదావరి జలాలను మళ్లించి, ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం హన్మపురం గ్రామ పరిధిలోని పంటపొలాలను పరిశీలించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పట్టణ కార్యదర్శి మాయ కష్ణ, ఏదునూరి మల్లేశం, కొండ అశోక్, పల్లెర్ల అంజయ్య, ఎల్లంల వెంకటేష్, మోటె ఎల్లయ్య, దండు గిరి, బందెల ఎల్లయ్య, బోడ అంజనేయులు, లక్ష్మయ్య, తోటకూరి నాగరాజు, మధు, కొమురయ్య, సత్తిరెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

పొలాల పరిశీలన

మోత్కూరు: భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఆయన వెంట దడిపల్లి ప్రభాకర్, కొంపల్లి ముత్తమ్మ, చింతకింది సోమరాజ్, వడ్డేపల్లి లక్ష్మణ్, కొంపల్లి గంగయ్య, రైతులు దడిపల్లి నవనీత, దడిపల్లి సైదులు ఉన్నారు.

సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

వలిగొండ: పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెల రాజయ్య అన్నారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట ఈర్లపల్లి ముత్యాలు, తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలంరెడ్డి, కల్యూరి రామచందర్, మొగిలిపాక గోపాల్, కందడి సత్తిరెడ్డి, గాజుల ఆంజనేయులు, వాకిటి వెంకటరెడ్డి, కొండే కిష్టయ్య, నాయకులు రేపాక ముత్యాలు, రాదారపు మల్లేశం, పల్సం లింగం, బంధారపు ధనుంజయ, దండెం నర్సిరెడ్డి పాల్గొన్నారు.

నష్టపరిహారం అందించాలి

యాదగిరిగుట్ట రూరల్: వర్షాభావ పరిస్థితుల కారణంగా ఎండిపోయిన పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మంగ నరసింహులు డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అధికారులు గ్రామాలను సందర్శించి పంట నష్టాన్ని అంచనా వేసి నివేదిక పంపించాలన్నారు. అనంతరం డీటీ నర్సింగరావుకు, వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, మండల కమిటీ సభ్యుడు జోగు శ్రీనివాస్, నాయకులు ఈశ్వర్ రెడ్డి, లింగం, అరుణ, నాగమణి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

సంస్థాన్ నారాయణపురం: ఎండిన వరిచేలకు నష్టపరిహారం అందించాలని సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వారిలో నాయకులు దోనూరి నర్సిరెడ్డి, దోడ యాదిరెడ్డి, కేశిరెడ్డి యాదవరెడ్డి, శంకరయ్య, భిక్షపతి, మంగమ్మ, నర్సిరెడ్డి తదితరులున్నారు.

విజయ సంకల్ప సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

భువనగిరి: హైదరాబాద్‌లో మంగళవారం నిర్వహించనున్న బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ కోరారు. సోమవారం భువనగిరిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన పట్టణ కమిటీ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు ఉమాశంకర్‌రావు, కౌన్సిలర్ ఉయదగిరి విజయ్‌కుమార్, జనగాం కవిత, ఊదరి లక్ష్మి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, పుల్ల శివశంకర్, రత్నపురం శ్రీశైలం, రమేష్ పాల్గొన్నారు.

వలిగొండ: బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న విజయ సంకల్ప సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బోల్ల సుదర్శన్ కోరారు. సోమవారం వలిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో దంతూరి సత్తయ్య, సీలోజి శ్రీరాములు, కసతాల అశోక్ రెడ్డి, నాగెల్లి సుధాకర్, బంధారపు రాములు, మారోజు అనిల్ కుమార్, ఎలిమినేటి వెంకటేష్, కందుల తానిషా, దయ్యాల వెంకటేష్, మంద నరసింహ, గండికోట హరికృష్ణ, బుంగమట్ల మహేష్, రామచంద్రు, పోలు నాగయ్య పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వకుండా ప్రజావాణి రద్దు

- ఇబ్బందులు ఎదుర్కొన్న అర్జీదారులు



ఇన్‌వార్డులో అర్జీలు ఇస్తున్న అర్జీదారులు

భువనగిరిటౌన్ : కలెక్టరేట్‌లో సోమవారం జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేశారు. కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి పర్యటనలో ఉన్నందున ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అయితే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లుముందస్తుగా సమాచారం ఇవ్వకపోవడంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు ఇబ్బంది పడ్డారు. విషయం తెలియకపోవడంతో అర్జీదారులు 11.30 గంటల వరకు నిరీక్షించారు. తీరా 12 గంటల సమయంలో ప్రజావాణి రద్దు చేసినట్లు కలెక్టరేట్ సిబ్బంది చెప్పడంతో బాధితులు ఇన్‌వార్డులో అర్జీలు ఇచ్చి వెళ్లిపోయారు.

మల్లన్నకు ప్రత్యేక పూజలు



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్

భువనగిరిటౌన్: పట్టణంలోని హుస్నాబాద్‌లో సోమవారం మల్లన్న పండుగ నిర్వహించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భువనగిరి పట్టణంలోని బైపాస్ వద్ద నిర్మిస్తున్న అంబేద్కర్ భవనం, అర్బన్ కాలనీలోని అర్బన్‌హెల్త్ కేంద్రాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణశాఖ అధ్యక్షుడు కూర వెంకటేశం, సోమయ్య, మజహర్ ఉన్నారు.

విరాళం అందజేత

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తులకు అందించే అన్నప్రసాదానికి ఆలయ రిటైర్డ్ అధికారి వేదాంతం నరసింహచారి,శోభ దంపతులు సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నేపథ్యంలో ఆలయ ఈఓకు చెక్కు అందించారు.

శ్రీకాంతాచారికి నివాళి

మోత్కూరు: మోత్కూరు నుంచి బయలుదేరిన బీసీల మహా పాదయాత్ర సోమవారం రాత్రి పొడిచేడుకు చేరుకుంది. ఈ సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడైన కాసోజు శ్రీకాంతాచారి విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. వారిలో ఆల్ ఇండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్, వైస్ చైర్మన్‌లు పటేల్ వనజ, వెలుగు వనిత, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేందర్ గౌడ్, హిందూ బీసీ మహా సభ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మహేందర్‌గుప్తా

భువనగిరి: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ చందా మహేందర్ గుప్తా నియామకమయ్యారు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామకపత్రం అందజేశారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా దుర్గయ్య

రామన్నపేట: బీజేపీ మండల అధ్యక్షుడిగా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన పల్లపు దుర్గయ్య నియామకమయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ సోమవారం పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

భువనగిరిటౌన్: భువనగిరి మండలంలోని హన్మాపురం గ్రామ సర్వే నంబర్ 28లో 76 ఎకరాల ప్రభుత్వ భూమిని గ్రామంలో ఇళ్లు లేని నిరుపేదలకు కేటాయించాలని సీపీఐ నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, నాగపురి యాదగిరి, బండారు ప్రభాకర్, దుర్గారావు, రామగోని ప్రవీణ్ కుమార్, రవీందర్ రెడ్డి, నరసింహ తదితరులు ఉన్నారు.

పైప్‌లైన్ పనులు ప్రారంభం

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు, 12వ వార్డులో రూ.2.5 లక్షల చొప్పున వ్యయంతో చేపట్టిన వాటర్ పైప్‌లైన్ పనులను సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ శ్రీకాంత్, కౌన్సిలర్లు మలిపెద్ది రజిత, బి.కళ్యాణ్‌చక్రవర్తి, కుమారస్వామి, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు బందారపు మల్లేష్ సోమవారం యాదగిరిగుట్టలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి అచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.

రుణాలు సకాలంలో చెల్లించాలి

ఆత్మకూరు(ఎం): తీసుకున్న రుణాలను మహిళలు సకాలంలో చెల్లించాలని ఏపీఎం పక్కీరయ్య అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఏపీఓ సమభావన సంఘాల సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకోం

ఆత్మకూరు(ఎం): దళితుల ఆత్మగౌరవాన్ని కించపరిస్తే ఊరుకోబోమని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్ అన్నారు. సోమవారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. యాదగిరిగుట్టలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వెంకటేష్, శ్రీను, కొంగరి రామచంద్రు, వస్తుపుల ఎల్లయ్య, కదిరె నవీన్, మేడి శ్రీను, కుమ్మరికుంట్ల ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఔదార్యం

రామన్నపేట: విద్యార్థినుల తండ్రి వైద్య ఖర్చులకు రామన్నపేట మండలం ఎన్నారం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థికసాయం అందించి ఔదార్యం చాటుకున్నారు. బాచుప్పల్‌కు చెందిన మద్ది మల్లేష్ ముగ్గురు కుమార్తెల్లో ఇద్దరు ఉషశ్రీ, తేజశ్రీలు ఎన్నారం ఉన్నత పాఠశాలలో చదువుతున్నారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మల్లేష్ తీవ్రంగా గాయపడడంతో బ్రెయిన్ సర్జరీ అయింది. కుటుంబ దీనస్థితిని తెలుసుకున్న పాఠశాల ఉపాధ్యాయులు, వారి ఆప్తమిత్రులు కలిసి సోమవారం రూ.52వేల ఆర్థికసాయం బాధిత కుటుంబానికి అందజేశారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

అడ్డగూడూరు: కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ కోకన్వీనర్ కురాకుల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అడ్డగూడురులో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో మండల బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పెద్దభిక్షం, శంకర్‌రెడ్డి, నరేందర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కుమారస్వామి పాల్గొన్నారు.

దివ్యాంగులకు అన్నదానం

వలిగొండ: మండలంలోని టేకులసోమారంలో సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో భువనగిరిలో సేవా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అధినేతలు పద్మ, దుర్గాదేవి సౌజన్యంతో సోమవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బుషపాక శివకుమార్, సంపత్తి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీబసవలింగేశ్వరస్వామి కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని దంతూర్ గ్రామంలో శ్రీబసవ లింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పార్వతీ, పరమేశ్వరుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు ధరింపచేసి మంగళ వాయిద్యాలు, వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య కల్యాణం జరిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మన్నె వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షురాలు బత్తుల మాధవి, మాజీ సర్పంచ్ దోటి కుమార్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ బోదాసు శ్రీను, దేవాలయ కమిటీ వైస్ చైర్మన్ పల్లెర్ల పాండు, ప్రధానకార్యదర్శి గంగదారి మురళీకృష్ణ, సహాయకార్యదర్శి బోదాసు చిన్న ఈదయ్య, సంయుక్త కార్యదర్శి జూపల్లి లింగస్వామి, కోశాధికారి ఎర్ర కొండల్, కె. సత్తయ్య పాల్గొన్నారు. అదేవిధంగా కల్యాణ మహోత్సవానికి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

మల్లన్నగుట్టలో అగ్నిగుండాలు



అగ్నిగుండాలకు తరలివచ్చిన భక్తజనం

రామన్నపేట: మండలంలోని నిదానపల్లి మలన్నగుట్టపై స్వయంభూగా వెలిసిన శ్రీ భ్రమరాంభ సమేత మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ముగిశాయి భద్రకాళీ పూజల అనంతరం అగ్నిగుండాల మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. వేడుకల్లో మండల ఎండోమెంట్ అధికారి అంబటి నాగిరెడ్డి, ఎంపీఓ పూట్కూరి అంజిరెడ్డి అర్చకుడు బ్రహ్మశ్రీ బేతోజు సత్యనారాయణశాస్త్రి, నార్మాక్స్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి, తాజామాజీ సర్పంచ్ గుత్తా నర్సింహారెడ్డి, ఎంపీటీసీ గోగు పద్మా సత్తయ్య, పంచాయతీ కార్యదర్శి సుమన్, కదారి స్వామియాదవ్, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, బాషమల్ల రాజు, కొండ మల్లేశం, జినుకల శ్రీనివాస్, కె.నరేష్, బొడ్డుపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కంటైనర్

తుర్కపల్లి: సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ నుంచి వస్తున్న కంటైనర్ తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రి శివారులో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టడంతో విరిగిపోయింది. దీంతో వ్యవసాయం బావులకు వెళ్లే విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పాడింది. వెంటనే విద్యుత్ అధికారులు మరమ్మతులు చేసి పునరుద్ధరించారు.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన లారీ నుజ్జు నుజ్జు అయింది.

మహిళ మెడలోంచి పుస్తెల తాడు అపహరణ

మోత్కూరు : గుర్తుతెలియని వ్యక్తులు నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి పుస్తెల తాడును అపహరించారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద పూల వ్యాపారం నిర్వహిస్తున్న గంగారం చంద్రయ్య భార్య యాదమ్మ ఆదివారం మధ్యాహ్నం అదే దుకాణంలో నిద్రించింది. రాత్రి ఇంటికి వెళ్లిన తరువాత మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడు కనిపించలేదు. మధ్యాహ్నం తాను షాపులో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని ముగ్గురు మహిళలు వచ్చారని, తాను లేచేలోగానే వెళ్లిపోయారని బాధితురాలు తెలిపింది. వారు వచ్చిన సమయంలోనే తన రూ.2.68 లక్షల విలువైన మూడున్నర తులాల పుస్తెల తాడు చోరీకి గురైందని వాపోయింది. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో బాధితురాలు సోమవారం ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

భువనగిరిలో చోరీ

భువనగిరి క్రైం : జిల్లా కేంద్రంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం వేసిన ఇంట్లో నగదు, బంగారు, వెండి ఆభరణాలు అపహరించారు. పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన ఇటుకల స్వామి ఆటో డ్రైవర్‌గా.. అతడి భార్య ఓ ప్రైవేట్ స్కూల్‌లో స్వీపర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం ఉదయం దంపతులు ఇంటికి తాళం వేసి ఎవరి పనులకు వారు వెళ్లిపోయారు. గమనించిన దుండగులు ఇంటి తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లో దాచిన రూ.15 వేల నగదు, బంగారు చెవు కమ్మలు, పావుతులం ఒంకు, 25తులాల పట్టా గొలుసులు అపహరించుకుపోయారు. స్వామి ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని స్థానికులు గుర్తించి అతడికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. స్వామి ఇంటికి వచ్చి చూడగా వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగిందని గుర్తించి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిధులు మంజూరు చేయాలి

భూదాన్‌పోచంపల్లి: మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఎరుకల నాంచారమ్మ జాతరకు అధిక నిధులు మంజూరు చేయాలని తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేశ్ కోరారు. ఈమేరకు సోమవారం తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్ నారసింహారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకిని రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నర్సింహ, ఉపాధ్యక్షుడు రుద్రాక్ష నర్సింహ, గోపాల్, వనం రమేశ్, వెంకటేశ్వర్లు, పాతపల్లి నర్సింహులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ ఎదుట సీపీఎం ధర్నా



ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరిటౌన్ : ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెల్లడించాలని చెప్పిన సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరించిన ఎస్‌బీఐ చైర్మన్‌ను అరెస్టు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం భువనగిరిలోని ఎస్‌బీఐ ఎదుట సీపీఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ ప్రభుత్వ ఒత్తిడితోనే ఎన్నికలు పూర్తయ్యే వరకు బాండ్ల వివరాలు వెల్లడించకుండా ఎస్‌బీఐ నాన్చివేత ధోరణి అవలంబిస్తోందన్నారు. బీజేపీ కార్పొరేట్ శక్తుల నుంచి ఎలక్టోరల్ బాండ్ల రూపంలో వేల కోట్ల నిధులు సమకూర్చుకొని రాజకీయ అవినీతితో ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తోందన్నారు. అనంతరం ఎస్‌బీఐ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాలో నాయకులు నర్సింహ, మల్లేశం, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, ఎంఏ ఇక్బాల్, కొండ అశోక్, రాజు, వెంకటేష్, ఎల్లయ్య పాల్గొన్నారు.